రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి తీవ్రగాయాలు

సీడం నగేశ్ (ఫైల్)

జన్నారం, ఫిబ్రవరి 23 :మండలంలోని మహ్మదాబాద్ వద్ద ప్రధాన రోడ్డుపైన గురువారం రాత్రి ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోయిన ప్రమాదంలో సీడాం నగేశ్ (45) అక్కడికక్కడే మృతి చెందగా కుర్సింగ భీంరావుకు తీవ్రగాయాలైనట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మృతుడి తమ్ముడు సీడాం కృష్ణ తెలిపిన కథనం ప్రకారం..మండలంలోని అల్లీనగర్‌కు చెందిన సిడాం నగేశ్(45), కుర్సింగ భీంరావు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు వెళ్లి తిరిగి వస్తున్నారు. మహ్మదాబాద్ వద్ద ముందుగా వెళ్తున్న కారుని ఓవర్‌టేక్ చేయబోయి అదుపు తప్పి రోడ్డు కిందకు వాహనం దూసుకెళ్లి పడిపోవడంతో వెనుక కూర్చున్న నగేశ్ కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భీంరావుకు తీవ్రగాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. నగేశ్‌కు భార్య శారద, కూతురు పూజ ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

దేవునిగూడలో విషాదం

- ఇరాక్ నుంచి ఇంటికి చేరిన కార్మికుడి మృతదేహం

వెంకటేశ్(24)

జన్నారం, ఫిబ్రవరి 23 : మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన కునారపు వెంకటేశ్(24) ఇరాక్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌తో జనవరి 30న మృతి చెందగా అతని మృతదేహం శుక్రవారం ఇంటికి చేరింది. వెంకటేశ్ ఉపాధి కోసం 6 నెలల క్రితం ఇరాక్ వెళ్లాడు. ఇరాక్ ఇబ్రహిల్ పట్టణంలో అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతన్ని అక్కడి ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. శుక్రవారం ఇంటికి చేరిన వెంకటేశ్ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు పోశన్న రాజవ్వ, భార్య పద్మ, బంధువులుల రోదనలు మిన్నంటాయి. గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్లో భక్తులు

లక్షెట్టిపేట : జాతరలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల ఏసీసీ : సమ్మక్కకు పూజలు చేస్తున్న భక్తులు

సమ్మక్కకు దండాలు..

- జనసంద్రంగా జాతర
- ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించిన భక్తులు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 23: జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరన కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లకు శుక్రవారం ఓడిబియ్యం, సీరె, సారె, బంగారం (బెల్లం), ముడుపులు సమర్పించి, కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించారు. గోదావరి తీరంలో గుడారాలు వంటలు చేసుకొని భోజనాలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా పోలీస్ కంట్రోల్ రూం నుంచి జాతరను పోలీసులు పరిశీలించారు. పార్కింగ్‌ను పర్యవేక్షించారు.

మొక్కులు తీర్చుకున్న నాయకులు

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఎత్తు బంగారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు రాజకుమారి దంపతులు కుమారుడు బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు వారి మొక్కును తీర్చుకున్నారు.

సంబురంగా వనదేవతల జాతర

హాజీపూర్, ఫిబ్రవరి 23 : మండలంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన సబ్బెపల్లి-గుడిపేట గ్రామాల శివారులోని బుగ్గగట్టు ప్రాంతంలో సమ్మక్క జాతర వైభవంగా జరిగింది. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 23 : పట్టణ మున్సిపాలిటీలోని గోదావరి తీరాన జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తులు పూజలు చేశారు. లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జ్ అర్పితా మారం రెడ్డి వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు మొక్కులు చెల్లించుకున్నారు. కమిటీ సభ్యులు, పట్టణ ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా ఆలయ కమిటీ సభ్యులు కానుగంటి మల్లయ్య, నిమ్మ రత్నాకర్, బుద్ధె రామన్న, మొల్దారం రవి, గడికొప్పుల కిష్టయ్య, వేముల రాజ గురువయ్య, కట్ల చంద్రయ్య, పెట్టెం శ్రీనివాస్, ఎన గందుల లక్ష్మణ్, దుంపటి కుమారస్వామి జాతరకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

కోటపల్లి మండలంలో..

కోటపల్లి, ఫిబ్రవరి 22 : మండలంలోని నక్కలపల్లి, మల్లంపేట, రాపనపల్లి గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మల జాతరలో భక్తులు మొక్కులు చెల్లించారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 23 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే1ఏ గని సమీపంలో పాలవాగు ఒడ్డున కొలువైన సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. మందమర్రి మండలంలోని గ్రామాలతో పాటు, జైపూర్, కాసిపేట, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 30 వేలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో తాండూర్(మందమర్రి ఇన్‌చార్జి) సీఐ శ్రీనివాస రావు పర్యవేక్షణలో రామకృష్ణాపూర్ ఎస్ఐ జీ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఆర్ రాజశేఖర్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, బెల్లంపలి ఎస్ఐ ప్రవీణ్, ఆర్ ఎస్ఐ శివకుమార్, 10 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 90 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించడంతో జాతర ప్రశాంతంగా సాగింది. జాతరలో సింగరేణి విభాగాలైన సివిల్, రెస్క్యూ విభాగం, సింగరేణి మెడికల్ విభాగం సిబ్బంది, ప్రభుత్వప్రాథమిక ఆరోగ్య కేంద్రం (మందమర్రి) వైద్య సిబ్బంది, సెక్యూరిటీ విభాగాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు సేవలందించారు.

వనదేవతలను దర్శించుకున్న సింగరేణి అధికారులు

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 23: సీసీసీ ముక్కిడిపోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మక్క జాతర వేడుకల్లో సింగరేణి అధికారులు పాల్గొని వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, తదితర అధికారులు అమ్మవార్లకు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసీ డిప్యూటీ బ్రాంచ్ కార్యదర్శి కొమురయ్య, సీనియర్ పీవో కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, ఫిబ్రవరి 23 : మండలంలోని మంగెనపల్లి గ్రామ శివారులో సమ్మక్కకు శుక్రవారం ఎంపీటీసీ సంతోష్‌కుమార్, మాజీ సర్పంచులు గాలి మధు, బొద్దున శంకర్, దుర్గక్క, జగన్, రామచంద్రం , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ దర్శించుకున్నారు.

బెల్లం బుట్టలతో వచ్చిన భక్తులు

రామకృష్ణాపూర్ : దర్శనానికి బారులు తీరిన భక్తులు

లక్షెట్టిపేట : పూజలు చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి

వృద్ధురాలికి సాయం చేస్తున్న కానిస్టేబుల్

కోటపల్లి : రాపనపల్లి గ్రామంలో బోనాలను సమర్పిస్తున్న భక్తులు

వేమనపల్లి : పూజలు చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

సైడ్ డ్రైన్ పనులను ప్రారంభించిన ఎంపీటీసీ

సైడ్ డ్రైన్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ స్వర్ణలత

జైపూర్, ఫిబ్రవరి 23: మండలంలోని ఇందారంలో ఎస్టీ కాలనీలో శుక్రవారం రూ.5 లక్షల ఎంపీ నిధులతో సైడ్ డ్రైన్ పనులకు ఎంపీటీసీ అరికె స్వర్ణ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు మహేందర్, వార్డు నాయకులు మూట లక్ష్మణ్, పూజారి గంగన్న మీనుగు దుర్గేశ్ తదితరులున్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

తాండూర్, ఫిబ్రవరి 23 : పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో పీ శ్రీనివాస్ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం బోయపల్లి గ్రామపంచాయతీని ఎంపీడీవో సందర్శించారు. నర్సరీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేశ్ ఉన్నారు.

నర్సరీల పరిశీలన

నెన్నెల, ఫిబ్రవరి 23: హరితహారంలో భాగంగా ఈజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను ఎంపీడీవో రాజేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మొక్కల పెంపకంపై కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మట్టితో నింపి ఉన్న బ్యాగుల్లో వెంటనే విత్తనాలను పెట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అనంతరం నందులపల్లి, ఘన్‌పూర్, గొల్లపల్లి, మైలారంలోని నర్సరీలను ఆయన పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో నవీన్ ఉన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 23: మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ జుడో యాత్ర శుక్రవారం లక్షెట్టిపేటకు చేరింది. కుల సంఘం ఆధ్వర్యంలో ఆయా కులాల నాయకులు యాత్రకు అంబేద్కర్ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. యాత్ర చేపడుతున్న మాదిగ జేఏపీ అధ్యక్షుడు పిడమర్తి రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల నాయకులు దర్శనాల నవీన్ కుమార్, చాతరాజు ఈశ్వర్, దర్శనాల రవి తేజ, అరెల్లి ప్రవీణ్, కముటం లారెన్స్, గోరు వాంతుల ప్రశాంత్, పున్ని, సోను, సిద్ధు, జీవన్ తదితరులున్నారు.

కళ్లద్దాలు పంపిణీ

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

దండేపల్లి, ఫిబ్రవరి 23: దండేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో దృష్టి లోపం గల విద్యార్థులకు గుమ్మడి రాజలింగు ఫౌండేషన్-తాళ్లపేట ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, ఫౌండేషన్ చైర్మన్ గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ప్రతి యేడు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- అదనపు కలెక్టర్ మోతీలాల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 23 : ఈ నెల 28వ తేదీ నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబందించి చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్‌మెంట్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజతో కలిసి మాట్లాడారు. జిల్లాలోని 25 సెంటర్లలో జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను బోర్డు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలకు జిల్లా కలెక్టర్ హై పవర్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారన్నారు. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలు చేశారు. పరీక్షల కోసం అధికారుల నియామకం, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ పూర్తయిందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని నేరుగా సెంటర్లకు వెళ్లి పరీక్ష రాయవచ్చన్నారు. మొదటి సంవత్సరం 8,394 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 7,135 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, వారికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు శరత్ కుమార్, నగేశ్, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, కస్టోడియన్లు పాల్గొన్నారు.

25న కబడ్డీ సీనియర్స్ పోటీలు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 23 : ఈ నెల 25న ఆదివారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా సీనియర్ మెన్స్ పోటీలు నిర్వహించి అత్యధిక ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ప్రాపబుల్స్ జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు మార్చి 2 నుంచి 4 వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో సీనిర్స్ కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పోటీలకు 85 కేజీల బరువులోపు ఉన్న వారు వారి ఆధార్ కార్డుతో ఈ నెల 25 ప్రగతి స్టేడియంలో సంప్రదించాలని కోరారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే దివారకర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు.

మాఘ పౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

దండేపల్లి, ఫిబ్రవరి 23: దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో నేడు జరుగనున్న మాఘ పౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. సుమారు 600 మందికి అన్నదానంతో పాటు, లడ్డూ, పులిహోర ప్రసాదం, భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో నిత్యవిధి, ప్రాభోదిక ఆరగింపు, తీర్థప్రసాదగోష్ఠి, నవగ్రహ హోమములు, బలిహరణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సప్తాహ భజనలు కొనసాగుతున్నాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో ఆలయంలో సందడి నెలకొన్నది.

నరనారాయణస్వామి ఆలయంలో వైభవంగా కుంకుమ పూజలు

కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

జన్నారం, ఫిబ్రవరి 23 :మండలంలోని కలమడుగు గ్రామంలోని శ్రీనరనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం 118 మంది మహిళలతో వేద పండితుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో శ్రీ నర నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు, భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించి అన్నదానం చేశారు. సాయంత్రం వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు యాదగిరి స్వదేశీరావు, కైరం కిషన్‌గౌడ్, కమిటీ సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను రద్దుచేసి ఎంసీహెచ్‌ను నిర్మించాలి

- పట్టణంలో ఆక్రమణలు తొలగించాలి
- పారిశుధ్య కార్మికులకు రూ.వెయ్యి వేతనంపెంపు
- మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మాట్లాడుతున్న చైర్మన్ ఉప్పలయ్య

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 23: మంచిర్యాల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్‌ను రద్దుచేసి దాని స్థానంలో ఎంసీహెచ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్‌చైర్మన్ ఆర్ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. గోదావరి తీరాన ఉన్న ప్రభుత్వ మాతాశిశు కేంద్రం వర్షాకాలంలో మునిగిపోతున్నందున, దానిని సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు చేసిన సూచన మేరకు ఐబీ చౌరస్తాలో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను రద్దుచేసి దాని స్థానంలో మాతాశిశు కేంద్రాన్ని నిర్మించాలని కౌన్సిల్ ప్రభుత్వానికి నివేదించింది. పట్టణంలోని ప్రధాన రహదారులకు ఇరుపక్కలా ఆక్రమణలను తొలగించాలని, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, జడ్పీ బాలుర పాఠశాల ముందున్న 15 తాత్కాలిక దుకాణాల వల్ల ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా వాటిని తొలగించాలని కౌన్సిల్ నిర్ణయించింది. పారిశుధ్య కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి అదనంగా రూ. వెయ్యి అందించాలని ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఆ మొత్తాన్ని చెల్లించడానికి కౌన్సిల్ ఆమోదం పలికింది. పట్టణంలో వీధిదీపాల స్థంభాలను తరలించేందుకు విద్యుత్ శాఖకు రూ. 13.88 లక్షలు చెల్లించేందుకు కౌన్సిల్ అనుమతి లభించింది. మున్సిపల్ సాధారణ నిధులతో అత్యవసరంగా చేపట్టిన పనులకు ముందస్తు పరిపాలన మంజూరి కింద రూ. 50.81 లక్షలు, 2023 అక్టోబర్ నుంచి ఫిబ్రవరి 2024 వరకు రూ. 13.42 లక్షలు, తాత్కాలిక పద్ధతిపై పారిశుధ్య కార్మికులను తీసుకున్నందుకు అయిన వ్యయం రూ. 13.50 లక్షలు చెల్లించేందుకు కౌన్సిల్ అనుమతి లభించింది. పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం పలికింది. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు తమతమ వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని చైర్మన్‌ను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, మేనేజర్ విజయ్‌కుమార్, ఎంఈ మధూకర్, టీపీఎస్ శ్యాంసుందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

డీఏ, పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 23 : రోజు రోజుకు పెరుగుతున్న ధరల వల్ల మధ్య తరగతి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు భయపడుతున్నారని, అందుకే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, బకాయి ఉన్న నాలుగు డీఏ(కరువు భత్యం)లను మంజూరు చేయాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు కోరారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని ఎస్‌టీయూ భవనంలో జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానుందని, ఆ లోపే రావాల్సిన డీఏలను ప్రకటించాలన్నారు. పీఆర్సీ బకాయిలు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, టీఎస్‌జీఎల్ఐ బాండుల మంజూరు, సరెండర్ లీవులు, సీపీఎస్ బకాయిలు, మెడికల్ బిల్లులు, తదితర బిల్లులను చెల్లించి టీచర్ల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగోన్నతులు నిలిచిపోయాయని, పెండింగ్ కేసులను పరిష్కరించి బదిలీల ఉద్యోగోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, స్కావెంజర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీసగౌని శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలర్ వీ కరుణాకర్, జిల్లా ట్రెజరర్ సత్తయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, హెచ్ఎం పీ ప్రభావతి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ మల్లేశ్, సీహెచ్ బాపు, కే కోటేశ్వర్ రెడ్డి, జే రజిత, జీ మన్మోహన్, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 23 : జిల్లాలోని దండేపల్లి మండలం మాకులపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కోయపోచం గూడెం ఆదివాసీ, గిరిజన, నాయక్‌పోడ్‌కు చెందిన 40 కుటుంబాలు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, వారికి పట్టాలిప్పించాలని శుక్ర వారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికిహైదరాబాద్ కార్యాలయంలో జిల్లా సీపీఎం బృంద నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండేపల్లి మండలం లింగాపూర్ శివారు 25, 26 సర్వే నెంబర్లలో 200 ఎకరాలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని, ఫారెస్ట్ అధికారులు సుమారు 160 మందిపై కేసులు, పీడీ యాక్టు కేసులు బనాయించారన్నారు. గత ప్రభుత్వం కొందరికి పట్టాలిచ్చిందని తెలిపారు. మిగతా వారికి కూడా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, అశోక్, చందు, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, సాదం బాపు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 23 : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో జిల్లాకు రెండు సీట్లు కేటాయించారని, అభ్యర్థులు జిల్లా వాసులై ఉండి 2017, జూన్ 1 నుంచి 2018, మే 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. సంబంధిత శాఖ ద్వారా జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని, అభ్యర్థి పేరిట జారీ చేయబడిన కులధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారు రూ.2 లక్షలు మించకుండా వార్షిక ఆదాయం కలిగి ఉ